క్లుప్తంగా

కొసోంగుడ పాఠశాలలో వైద్య శిబిరం



విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

డుంబ్రిగుడ: కించుమండ పంచాయతీ కొసోంగుడ ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్ వైజర్ పద్మ, సిబ్బంది, హెచ్ఎం విలీయం కేరి పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో ధరలు నియంత్రించాలి



వ్యాపారులతో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ రాజారమేష్

అరకులోయ రూరల్: మార్కెట్ యార్డులో కూరగాయల ధరలు నియంత్రించాలని ఏఎంసీ చైర్మన్ కిల్లో రాజారమేష్ తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో కూరగాయల వ్యాపారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యార్డులో మార్కెట్ ధరలకు విరుద్ధంగా వ్యాపారులు విక్రయిస్తున్నట్లు కొనుగోలుదారుల నుంచి ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇకపై తమ దృష్టికి వస్తే దుకాణాలు రద్దు చేస్తామన్నారు. ప్రతి వ్యాపారి మార్కెట్ యార్డులోనే విక్రయించాలన్నారు. సర్పంచ్ దాసుబాబు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్ల పంపిణీ



వాలీబాల్ కిట్లు పంపిణీ చేస్తున్న ఎస్ఐ సంతోష్‌కుమార్

డుంబ్రిగుడ: కంద్రుం పంచాయతీ జాకరవలసలో ఎస్ఐ సంతోష్‌కుమార్ యువతకు వాలీబాల్ కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి నిర్మూలన, యువత చెడు మార్గంలో నడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గంజాయి సాగు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, సర్పంచ్ హరి పాల్గొన్నారు.

నేడు సీతారామ విగ్రహాల ప్రతిష్టాపనోత్సవం



పాకలపాటి గురుదేవుల ఆశ్రమం శ్రీరామానంద స్వామిజీ, భక్తులు

జి.మాడుగుల: చింతపల్లి మండలం కృష్ణాపురంలో వైకుంఠ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో విగ్రహాల ప్రతిష్టాపనోత్సవం ఆదివారం నిర్వహిస్తున్నట్లు పాకలపాటి గురుదేవుల ఆశ్రమం శ్రీరామానందస్వామిజీ, వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మత్స్యరాస మత్స్యరాజు తెలిపారు. భగవాన్ శ్రీదామరాజు వేంకట రామయోగిశ్వరుల దివ్య సన్నిధానంలో దేవాలయం నిర్మించామన్నారు. సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలు ప్రతిష్టాపన చేస్తామన్నారు.

లోన్ యాప్‌లతో మోసపోవద్దు

కొయ్యూరు: లోన్ యాప్‌లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజారావు సూచించారు. ఆయన శనివారం కంతారంలో లోన్ యాప్‌లపై అవగాహన కల్పించారు. ఎవరైనా లోన్ ఇస్తామని చెప్పగానే నమ్మి మోసపోవద్దని సూచించారు. సకాలంలో లోన్ తిరిగి చెల్లించకుంటే తీవ్ర వేధింపులకు గురిచేస్తారని హెచ్చరించారు. చిన్న విషయాలకు తగాదాలు పడొద్దన్నారు. కోడిపందేలు, పేకాట, గంజాయి జోలికి పోవొద్దని సూచించారు. ప్రజల కష్టకాలంలో ఆదుకునేందుకు పోలీసు శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

- మండలాభివృద్ధికి రూ.200 కోట్లు వెచ్చించాం
- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, హాజరైన కన్వీనర్లు, తదితరులు



మాట్లాడుతున్న అరకు అసెంబ్లీ పరిశీలకుడు కొండలరావు

హుకుంపేట: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందిస్తున్న గ్రామ వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపునకు రథసారథులని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, అరకు అసెంబ్లీ పరిశీలకుడు కొండపల్లి కొండలరావు అన్నారు. శనివారం స్థానిక కేజీబీవీ ప్రాంగణంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న' అనే కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం చేయలేనంతంగా మన ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలు అందించడంలో గ్రామ వలంటీర్లు ప్రధానంగా పని చేస్తున్నారన్నారు. వీరికి తోడుగా గృహ సారథులు, కన్వీనర్లను ప్రభుత్వం నియమించిందన్నారు. గిరిజన ప్రాంతంలో సంక్షేమ పథకాలతోపాటు ప్రతీ రైతుకు అటవీ హక్కుల పత్రాలు పంపిణీ చేసిందన్నారు. పంచాయతీల పరిధిలో వలంటీర్ల ద్వారా అందుతున్న పథకాలను గడపగడపకు వెళ్లి గృహ సారథులు, కన్వీనర్లు అడిగి తెలుసుకుని అవగాహన కల్పించాలన్నారు. హుకుంపేట మండలంలో ఇప్పటివరకు రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. నూతనంగా రోడ్లు, వంతెనలు మంజూరు చేశామని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. అరకు అసెంబ్లీ పరిశీలకుడు కొండలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన, అరకు నియోజకవర్గంలో పాల్గుణ పాలన బ్రహ్మాండంగా ఉందన్నారు. ప్రతీ పక్షాలు ఎన్ని కూతలు కూసినా వచ్చే ఎన్నికల్లో 175 సీట్లతో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యం అన్నారు. పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చెట్టి వినాయ్, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టరు సోమేశ్వరి, ఎంపీపీ కూడా రాజుబాబు, వైస్ ఎంపీపీ ఒంటుబు ప్రియాంక, రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, మండలాధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ బత్తిరి రవిప్రసాద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొండలరావు, సొసైటీ బ్యాంకు చైర్మన్ రామకృష్ణ, మండల గౌరవాధ్యక్షుడు గండేరు చిన సత్యం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గిరిజనులు పోలీసులతో మమేకం కావాలి

సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్



గిరిజనులకు రగ్గులు పంపిణీ చేస్తున్న సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్

ముంచంగిపుట్టు: గిరిజనుల అభివృద్ధి కోరుకునే పోలీసు శాఖతో మమేకమై ఉండాలని సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్ ఆకాంక్షించారు. సీఆర్పీఎఫ్ 198 బెటాలియన్ కమాండెంట్ రాజేష్ పాండే ఆదేశాలతో స్థానిక ఇ–198 బెటాలియన్ పోలీసులు సివిల్ యాక్షన్ ప్రోగ్రాం శనివారం కించాయిపుట్టు పంచాయతీ దారపల్లి గ్రామంలో నిర్వహించారు. అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్, సర్పంచ్ ఎస్.సుభాష్‌చంద్ర 130 మంది గిరిజనులకు రగ్గులను పంపిణీ చేశారు. అనంతరం గిరిజనులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజ్‌కుమార్ మాట్లాడుతూ గిరిజనులు అన్ని విధాలా అభివృద్ధి సాధించాలని సంకల్పంతో పోలీసు శాఖ నిరంతరం పని చేస్తుందన్నారు. గిరిజనులకు పోలీసు శాఖకు సత్సంబంధాలు మరింతగా మెరుగుపడాలనే ఉద్దేశంతో గిరి గ్రామాల్లో సివిల్ యాక్షన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, చెడు మార్గాల వైపు వెళ్లకూడదని యువతకు సూచించారు. ఇన్‌స్పెక్టరు సదానంద యాదవ్, ఏఎస్ఐ తిరుపతిరావు, స్థానిక పోలీసులు, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

గొర్రె, మేకలకు పీపీఆర్ టీకాలు



కిలగాడలో వ్యాక్సిన్ వేస్తున్న పశు వైద్య సిబ్బంది

డుంబ్రిగుడ: కొర్రా పంచాయతీ సంగంవలస, కొర్రా గ్రామాల్లో శనివారం కించుమండ వీడి వైద్యాధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎటువంటి వ్యాధులు సంభవించకుండా ఉండేందుకు ఈ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సిబ్బంది తప్పకుండా పాడి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది జానకి, త్రినాథ్‌రావు, ఆనంత్‌రావు, మనోజ్ పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: గొర్రెలు, మేకలకు పి.పి.ఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కిలగాడ పశువైద్యాధికారి ఎం.సౌజన్యదేవి తెలిపారు. కిలగాడ పంచాయతీ దారపల్లిలో శనివారం 87 మేకలు, గొర్రెలకు పీపీఆర్ (చిన్న పారుడు వ్యాధి నివారణ టీకాలు) వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పారుడు వ్యాధి వల్ల నోటిలో పుండ్లు, ముక్కు నుంచి చీము రావడం, జ్వరం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. 23,700 పి.పి.ఆర్ వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయన్నారు. పశు వైద్య సిబ్బంది రఘునాథ్, రఘురాం, తిరుపతి పాల్గొన్నారు.

గంగవరం: చిన్నపారుడు వ్యాధి నివారణ కోసం ఈ నెల 28 వరకు మండలంలో గంగవరం, మొల్లేరు, నెల్లపూడి పశు వైద్యశాలల పరిధిలో పీపీఆర్ నిరోధక టీకాలు వేస్తున్నట్లు నెల్లిపూడి గ్రామీణ పశు వైద్యశాల వెటర్నరీ అధికారి పి. అప్పన్నబాబు తెలిపారు. శనివారం నెల్లిపూడిలో 185 గొర్రెలకు, 245 మేకలకు టీకాలు వేశామన్నారు.

మార్కెట్‌ను ముంచెత్తిన కొత్తిమీర



రాజవొమ్మంగి: స్థానిక వారపు సంతను కొత్తిమీర ముంచెత్తింది. 250 గ్రాముల కొత్తిమీర కట్ట రూ.80. ఒకే సారి రూ.15కు తగ్గిపోయింది.

రోడ్డు పక్కన దుకాణాలను తొలగించాల్సిందే..



వ్యాపారులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో సాయి నవీన్

పాడేరు రూరల్: పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ వి.త్రినాథనాయుడు, ఎస్ఐ లక్ష్మణ్, ఎంపీడీవో సాయినవీన్ హెచ్చరించారు. శనివారం స్థానిక మోదకొండమ్మ తల్లి ఆడిటోరియంలో పట్టణ వ్యాపారులతో ట్రాఫిక్ నియంత్రణపై సమావేశం నిర్వహించారు. వ్యాపారులు తమ దుకాణాలను రహదారుల పక్కన డ్రైనేజీలను ఆక్రమించుకుని ముందుకు రావడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుందన్నారు. రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముతున్న వ్యాపారులు, పాత బస్టాండ్ వద్ద కూరగాయల దుకాణదారులు తమ దుకాణాలను తక్షణమే రైతు బజారుకు తరలించాలన్నారు. లేదంటే పంచాయతీ, రెవెన్యూ శాఖల అధికారుల సహాయంతో తొలగిస్తామని హెచ్చరించారు. పంచాయతీ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డుల పంపిణీ



ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వై.రామవరం: దేవరమడుగులు గ్రామ సచివాలయంలో శనివారం ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కుల, ఆదాయ, నివాస తదితర ధ్రువీకరణ పత్రాలతోపాటు లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, ఎంపీటీసీ వీరమళ్ల సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ వలాల విశ్వమ్మ, సర్పంచ్ ముత్యాల సూకరాజు, మండల కన్వీనర్ ఎం అప్పారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకుడు గుడ్ల త్రిమూర్తులు, మండల నాయకులు మండల నాయకులు కె.కనకరాజు, ఎం భారతిబాబు, మడి బాబి, బి.సూకరాజు, కె రమేష్, ఎం నారాయణరావు, కె. బాలరాజు, వీఆర్వో గుడ్ల రాజు పాల్గొన్నారు.

గడప గడప కార్యక్రమం నిధుల పెంపు

చింతపల్లి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయాలకు అదనపు నిధులు మంజూరయ్యాయని ఎంపీడీవో లాలం సీతయ్య తెలిపారు. గతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామాల్లో గుర్తించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఒక్కో సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరు చేసిందన్నారు. ఈ నిధులు సరిపోవని అదనపు నిధులు కేటాయించాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టిగుళ్లి భాగ్యలక్ష్మి సీఎం జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మరో రూ.20 లక్షల చొప్పున మంజూరు చేశారన్నారు. మండలంలో 22 గ్రామ సచివాలయాలకు గాను 14 సచివాలయాలకు నిధులు కేటాయించినట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ నుంచి ఆదేశాలు అందాయన్నారు. మిగతా 8 సచివాలయాలకు త్వరలో నిధులు కేటాయిస్తారన్నారు. పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారన్నారు.

అంగన్‌వాడీల సమస్యలపై వినతి



సిబ్బందికి వినతి పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

జి.మాడుగుల: అంగన్‌వాడీలకు డిసెంబర్, జనవరి వేతనాలు చెల్లించాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి జె. దీనబంధు, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు జి. మోదకొండమ్మ డిమాండ్ చేశారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బందికి శనివారం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విజిట్ల పేరుతో వేధింపులు ఆపాలన్నారు. 2020–21లో విధుల్లో చేరిన అంగన్‌వాడీలకు తొమ్మిది నెలల బకాయి వేతనాలు చెల్లించాలని, మెడికల్ లీవ్ సదుపాయం కల్పించాలని కోరారు. సీఐటీయూ వి. మహేష్, రాజేశ్వరి, విజయకుమారి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మత్స్యగుండం జాతరకు పటిష్ట భద్రత

- పాడేరు సీఐ సుధాకర్



మత్స్యగుండంలో కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న సీఐ సుధాకర్

హుకుంపేట: ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగుండంలో ఈ నెల 17, 18, 19 తేదీల్లో జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన భద్రత కల్పిస్తామని పాడేరు సీఐ సుధాకర్ తెలిపారు. శనివారం మత్స్యగుండం మత్స్యలింగేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. వాహనాలు నిలుపుదల చేసే స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీతో సమావేశమయ్యారు. పండగలో తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై చర్చించారు. ఎస్సై సతీష్, సర్పంచ్ పతం శాంతకుమారి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎ. సింహాచలంనాయుడు, కార్యదర్శి గోపాలపాత్రుడు, మత్స్య కొండబాబు, అల్లంగి బాలయ్య, ఈశ్వర్, హరినాథ్ పాల్గొన్నారు.

పశు అంబులెన్స్ సేవలతో ఎంతో మేలు



అవగాహన కల్పిస్తున్న పశు వైద్య సిబ్బంది

ముంచంగిపుట్టు: వైఎస్సార్ సంచార పశువైద్య సేవ అంబులెన్స్ వల్ల గిరిజన పాడిరైతులకు ఎంతో మేలు కలుగుతుందని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పాంగి మల్లికార్జున్ తెలిపారు. శనివారం స్థానిక వారపు సంతలో పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైఎస్సార్ సంచార పశువైద్య అంబులెన్స్ సేవలు, టోల్ ఫ్రీ నంబర్ 1962పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా పశు అంబులెన్స్‌ను రాష్ట్రంలోనే ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. బుంగాపుట్టు సర్పంచ్ వసంత, జర్జుల ఎంపీటీసీ విజయలక్ష్మి, మండల నేతలు జగన్నాథం, కొండలరావు, గాసిరావు, సుందర్‌రావు, సురేష్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చేయూత



బాధిత కుటుంబానికి సాయం అందిస్తున్న ఉపాధ్యాయుడు చిన్నారావు

వై.రామవరం: పి. యర్రగొండ గ్రామ సచివాలయం పరిధి కోకితగొంది గ్రామ వలంటీరు ఆర్‌వీవీ సత్యనారాయణరెడ్డి కుటుంబానికి శనివారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు ముర్ల చిన్నారావు నిత్యావసర వస్తువులు, దుస్తులు, నగదు అందజేశారు. గత బుధవారం గ్రామ వలంటీరు పూరిల్లు అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన విషయం విదితమే. ఈ సందర్భంగా ఆయనకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలియజేసింది.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్

రాజవొమ్మంగి: లోదొడ్డి గ్రామంలో విష ప్రయోగం చేసిన జీలుగ కల్లు సేవించి మృతి చెందిన ఐదు కుటుంబాల వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం పార్టీ మండల నాయకులు డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. గతేడాది ఫిబ్రవరి 2న గ్రామంలో జీలుగ కల్లు సేవించి గంటల వ్యవధిలోనే చదల సుగ్రీవు, వేమా లోవరాజు, బూసరి సన్యాసిరావు, పొత్తూరి గంగరాజు, కుడే ఏసుబాబు మరణించిన సంగతి విదితమే. వీరి కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని కోరారు. లోతా రామారావు, కోండ్ల సూరిబాబు, జగన్నాథం, రమేష్, రాజులు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగిలో మొరాయిస్తున్న ఇంటర్నెట్


- స్తంభించిన బ్యాంక్ సేవలు

రాజవొమ్మంగి: స్థానికంగా బ్యాంకు సేవలు స్తంభిస్తున్నాయి. రోజులో ఒకటి రెండు గంటలు పనిచేసినా మిగతా సమయం అంతా నెట్‌వర్క్ కోసం ఎదురు చూడాల్సి వస్తోందని స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్ మేనేజర్ లోవరాజు వాపోయారు. ఈ బ్యాంకుకు సర్వీస్ ప్రొవైడర్ బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ నెట్ వర్క్ పనిచేయడం లేదు. దీనితో మండంలోని సుదూర ప్రాంతాల నుంచి బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు రోజంతా పడిగాపులు పడుతున్నారు. ముఖ్యంగా డ్వాక్రా సంఘాల వారు తమ రుణాలను, పొదుపులను ఖాతాలకు జమ చేసేందుకు వచ్చి నెట్‌వర్క్ లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ గ్రామానికి కాకినాడ జిల్లా ఏలేశ్వరం నుంచి బీఎస్ఎన్ఎల్ సేవలు స్తంభిస్తున్నాయి. నర్సీపట్నం నుంచి బీఎస్ఎన్ఎల్ సేవలందిస్తోంది. అటు ఇటు కూడా జాతీయ రహదారి విస్తరణ పనులు ముమ్మరంగా చేస్తున్న నేపథ్యంలో ఓఎఫ్‌సీ (ఆప్టికల్ ఫైబర్ కేబుల్) లైన్లు ఎక్కడికక్కడ తెగిపోతూ ఉండటంతో ఈ సమస్య ఉత్పన్నమవుతోందని వాపోతున్నారు. ఉన్నతాధికారులు కలిగించుకుని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమాచార వ్యవస్థలోని సమస్యలను పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

అనంతగిరి: మండల కేంద్రంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు శెట్టి ఆనంద్ తెలిపారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొంటున్నారని, సంక్షేమ పథకాలపై నేరుగా లబ్ధిదారులను కలిసి తెలుసుకుంటారని పేర్కొన్నారు.

వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట



సుబ్బంపాడులో నూతన ఆలయంలో ప్రతిష్టించిన సీతారాముల విగ్రహాలు

రాజవొమ్మంగి: సుబ్బంపాడులో రామాలయంలో సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట శనివారం వైభవంగా జరిగింది. మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలు, హోమాల మధ్య సర్పంచ్ చీడి శివ, సూకరత్నం దంపతులు పీటలపై కూర్చొని శాస్త్రోక్తంగా పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అశేషంగా హాజరైన భక్తులు స్వామి వారిని దర్శించుకుని భక్తిపారవశ్యులయ్యారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం



పెదగంగుడిలో అవగాహన కల్పిస్తున్న సచివాలయ కన్వీనర్ గణేష్, గృహ సారథులు

అరకులోయ రూరల్: సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సుంకరమెట్ట పంచాయతీ పెదగంగుడిలో సచివాలయ కన్వీనర్ బురిడి గణేష్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి శనివారం గృహ సారథులు స్టిక్కర్లు అంటించారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. గృహ సారథులు నాన్నిబాబు, అలేఖ్య, గ్రామ వలంటీర్ కిరణ పాల్గొన్నారు.

గృహసారథుల సమావేశానికి ఏర్పాట్లు

డుంబ్రిగుడ: అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు ఈ నెల 7న మండల గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథుల సమావేశం నిర్వహణకు వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం స్థల పరిశీలన చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు శెట్టి గోపాల్, సర్పంచ్ వెంకటరావు, ఉప సర్పంచ్ జగ్గునాయుడు, సీనియర్ నాయకులు కృష్ణారావు, సింహాచలం, మాజీ జెడ్పీటీసీ శ్రీరాములు పాల్గొన్నారు.

దిసోమ్ బృందం పర్యటన

చింతూరు: ఎథికల్ అండ్ పొలిటికల్ లీడర్‌షిప్ స్కూల్‌కు చెందిన దిసోమ్ బృందం రెండ్రోజుల పాటు చింతూరు, ఎటపాక మండలాల్లో పర్యటించనున్నట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడె మురళి శనివారం తెలిపారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు, కోయభాష సాహిత్య కార్యక్రమాలతో పాటు ఇతర సమస్యలను బృందం సభ్యులు పరిశీలిస్తారని పేర్కొన్నారు.

రేపు ఆయిల్‌పామ్‌పై అవగాహన సదస్సు

రాజవొమ్మంగి: అప్పలరాజుపేట కమ్యూనిటీ హాల్లో ఆయిల్ పామ్ సాగుపై సోమవారం ఉదయం రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు వీహెచ్ఏ (ఉద్యానవనం) రామరాజు తెలిపారు. ఈ ప్రాంతం ఆయిల్‌పామ్ సాగుకు అన్ని విధాలా అనుకూలంగా ఉందన్నారు. సాగు విస్తీర్ణం పెంచేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నట్టు కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ పేర్కొన్నారు. ఆసక్తి రైతులు హాజరు కావాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన



స్పర్శ ఆకృతిలో కూర్చొన్న విద్యార్థినులు

సాక్షి, పాడేరు: ప్రభుత్వం కుష్టు వ్యాధిపై నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా గుత్తులపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలోని శనివారం మినుమూలూరు వైద్య బృందం స్పర్శ లెప్రసీ (కుష్టు వ్యాధి)పై అవగాహన కల్పించింది. వైద్యాధికారి గోపాలకృష్ణ, హెచ్‌వీ వరలక్ష్మి ఆధ్వర్యంలోని ఇక్కడ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. స్పర్శ ఆకృతితో కూర్చొని ప్రదర్శన చేపట్టారు. హెచ్ఎం సింహాచలం, వైద్య సిబ్బంది శంకర్, మంగ తదితరులు పాల్గొన్నారు.